చిన్నతరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి కృషి

• టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 23 : చిన్నతరహా పరిశ్రమల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో బుధవారం చిన్నతరహా పరిశ్రమల ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగతా హాజరై సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగావకాశాలు కలుగుతాయని, గ్రామమంతా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం చిన్నతరహా పరిశ్రమల ఓనర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా పి.బాలనర్సింహ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా టి.నాగచారి, జాయింట్ సెక్రటరీగా గోవింద్ తివారీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.జ్యోతీమహేందర్‌రెడ్డి, సభ్యులుగా సీహెచ్ నర్సింహారెడ్డి, మధుసూదనాచారి, ప్రభాకర్, వేణుగోపాలచారి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాము, హాతిరామ్‌నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీఐఎఫ్ అధ్యక్షుడు కొండవీటి సుధీర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురిపాల గోపాల్‌రావు, బీజడ్ఎం రఫిక్, టీజీఐజడ్ఎం సంతోష్, ఐలా కమిషనర్ నాగరాజు, మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ సంతోష పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దంతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి, జూలూరు పీఏసీఎస్ చైర్మన్లు కందాల భూపాల్‌రెడ్డి, అందెల లింగంయాదవ్ అన్నారు. పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో భీమనపల్లి, కనుముక్కుల, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, దంతూరు, రేగులగూడెం, రేవణపల్లి, నారాయణగిరి, పిల్లాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో, జూలూరు సొసైటీ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల లాలయ్య, కుక్క దానయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, సహకార సంఘం సీనియర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, సీఈఓలు నర్సింహ, బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, నాయకులు బత్తుల మాధవి, కుమార్, హరీశ్ యాదవ్, పద్మారెడ్డి, రేణుక, ప్రభాకర్, బాలమణి, ఎల్లారెడ్డి, విశ్వనాథం, సతీశ్‌చారి, యాదిరెడ్డి, బుచ్చిరెడ్డి, గోవర్ధన్, దర్శన్‌రెడ్డి, బాలు, రైతులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : తాసీల్దార్

మల్కాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాసీల్దార్ హరికృష్ణ

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 23 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాసీల్దార్ హరికృష్ణ అన్నారు. మండలంలోని చిన్నకొండూరు, ఎనగంటితండా, మల్కాపురం, అల్లాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్లకు తీసుకురావాలన్నారు.

కార్యక్రమంలో ఏడీ వెంకటేశ్వర్‌రావు, ఏఓ నాగరాజు, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం హరినాయక్, సత్యం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

• మహాత్మా జ్యోతిరావు పూలే ఎస్ఓఈ ప్రిన్సిపాల్ శ్రీనివాస్

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 23 : విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే సొసైటీకి సంబంధించిన అండర్ – 14, 17 విభాగాల్లో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులందరూ వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్ పోటీల్లో విజయం సాధించాలని సూచించారు. పట్టుదల, ఓర్పు ఉంటే విజయం సాధ్యమవుతుందన్నారు. అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ లింగయ్య, కాలేజీ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఇస్రో మాజీ సైంటిస్ట్ యాల శివప్రసాద్, బీబీనగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, మోటకొండూరు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రిన్సిపాల్ అసిస్టెంట్ ఝాన్సీ, డిప్యూటీ వార్డెన్ హేమిమా పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

• పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 23 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రల్లోనే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని నారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కిషన్ నాయక్, బొడ్డుపల్లి గాలయ్య, ఉప్పల కృష్ణ, అంజయ్య, నాయకులు లింగస్వామి, భిక్షపతి నాయక్, సతీశ్, బాలకృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి దరఖాస్తులో గెజిటెడ్ సంతకం సమస్యను పరిష్కరించాలి'

యాదగిరిగుట్ట, అక్టోబర్ 23 : కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే పత్రాలపై గెజిటెడ్ సంతకం సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ పట్టణ నాయకులు చిత్తర్ల బాలయ్య కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కల్యాణలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకునే క్రమంలో గెజిటెడ్ అధికారి సంతకం కోసం ఎవరి వద్దకు వెళ్లినా నిరాకరిస్తున్నారని తెలిపారు.

దాంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అభ్యర్థుల పూర్తి వివరాలు, పత్రాలను పరిశీలించి మండలంలో ఉన్న గెజిటెడ్ అధికారులందరికీ సంతకాలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

వైభవంగా సుదర్శన నారసింహ హోమం



స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హోమం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం ప్రధానాలయ ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణ మండపంలో వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహస్వామిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణతంతును జరుపుగా.. భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపి భక్తులకు నిజరూప దర్శనం కల్పించారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చన నిర్వహించగా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామివారికి వెండి మొక్కుజోడు సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి స్వామివారికి తిరువారాధన, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. స్వామివారిని 8వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.24,55,082 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారిని రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేనేత జన సమాఖ్య జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

చేనేత జన సమాఖ్య జిల్లా సమావేశంలో పాల్గొన్న నాయకులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 : చేనేత జన సమాఖ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్, జిల్లా నాయకుడు వేశాల మురళి అధ్యక్షతన బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కర్నాటి పురుషోత్తం (పోచంపల్లి), ఉపాధ్యక్షులుగా రాపోలు సత్యనారాయణ (భోగారం), మిరియాల నాగార్జున (రామన్నపేట), ప్రధాన కార్యదర్శిగా అయిటిపాముల మహేందర్ (భూదాన్ పోచంపల్లి), సహాయ కార్యదర్శిగా ఈపూరి విష్ణు (పోచంపల్లి), కోశాధికారిగా బింగి భాస్కర్ (పోచంపల్లి), కార్యవర్గ సభ్యులుగా ఏలె శ్రీనివాస్, గజ్జెల రామకృష్ణ, గంజి చంద్రయ్య, కూరపాటి అంజయ్య (భువనగిరి), ఇమ్మటి ఈశ్వర్ (కొయ్యలగూడెం), కర్నాటి జనార్దన్ (చౌటుప్పల్), సంగిశెట్టి లక్ష్మీనారాయణ (సంస్థాన్ నారాయణపురం) ఎన్నికయ్యారు.

సీపీఎం పోచంపల్లి పట్టణ కార్యదర్శిగా జగన్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 : సీపీఎం పోచంపల్లి పట్టణ కార్యదర్శిగా దుబ్బాక జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి, నాయకులు కోడె బాలనర్సింహ, కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కండేశ్వరస్వామి భజన మండలి వార్షికోత్సవం

మార్కండేశ్వరస్వామి పూజల్లో పాల్గొన్న భజన మండలి ప్రతినిధులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 : పట్టణంలోని మార్కండేశ్వరస్వామి భజన మండలి 48వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మేలుకొలుపు, ధ్వజారోహణం, యజ్ఞం, రుద్రాభిషేకం, బిల్వ అష్టోత్తర శత నామావళి, సీతారామచంద్రస్వామి పూజ, భ్రమరాంబ దేవికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి అభిషేకం, నవగ్రహ పూజ, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, భజన మండలి అధ్యక్షుడు కొంగరి బాలనర్సింహ, ప్రతినిధులు కూరపాటి వెంకటేశం, భాస్కర్, బాలనర్సింహ, నర్సింహ, చెన్నకేశవులు, హరిశంకర్, రాజు, శ్రీను, వాసు, రాము, బాలయ్య, రాజు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ చోరీ

మోటకొండూర్, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని ఓ వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ అయ్యింది. గ్రామానికి చెందిన మల్గ గౌరయ్య, శ్రీశైలం వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరు చోరీకి గురైంది. రెండు, మూడ్రోజుల నుంచి పత్తి పనుల్లో నిమగ్నమైన రైతులు బుధవారం కరెంట్ రాకపోవడం గమనించి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూశారు. కాపర్ వైరు చోరీ జరిగినట్లు గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌లో కొత్త కాపర్ వైర్ వేశారు. చోరీపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించొద్దు

• పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి

మక్తానంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 23 : వరి ధాన్యాన్ని రైతులు మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవద్దని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, కొండమడుగు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం ఉండేలా చూడాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమె శ్యామ్, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, నాయకులు పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సంజీవరెడ్డి, పాండు రంగంగౌడ్ పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రైతుబంధు సమితి మండల మాజీ కో ఆర్డినేటర్ ఇంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 23 : మండలంలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని రైతుబంధు సమితి మండల మాజీ కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని, అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే రానున్న రోజుల్లో ప్రజలు తరిమి కొట్టడం ఖాయమని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు కోరె భిక్షపతి, బాషబోయిన ఉప్పలయ్య, గడ్డం దశరథగౌడ్, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, నాగరాజు, మల్లికార్జున్, సతీశ్, విశాల్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి'

రహీంఖాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎంఈఓ మహదేవరెడ్డి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 23 : ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి విద్యార్థులకు ఉత్తమ విద్య అందివ్వాలని ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి అన్నారు. మండలంలోని రహీంఖాన్‌పేట, సర్వేపల్లి ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందివ్వాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు మాధవీలత, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పాల సేకరణ ధర తగ్గించొద్దు : సీపీఎం

కేర్చిపల్లిలో పాల కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న పాడి రైతులు

వలిగొండ, అక్టోబర్ 23 : మదర్ డెయిరీ పాల సేకరణ ధరను తగ్గించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మండలంలోని కేర్చిపల్లి గ్రామ పాడి రైతులతో కలిసి పాల సేకరణ కేంద్రం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సేకరణ ధరను తగ్గించి రైతులకు అన్యాయం చేయవద్దని మదర్ డెయిరీ యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ కందగట్ల సాయిరెడ్డి, నాయకులు దయ్యాల మల్లేశం, కందాడి శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, సత్యరాములు పాల్గొన్నారు.

నూనె వెంకటస్వామి అరెస్ట్ అప్రజాస్వామికం : సూర్యప్రకాశ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నల్ల సూర్యప్రకాశ్

చౌటుప్పల్, అక్టోబర్ 23 : అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టిన బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకటస్వామి అరెస్ట్ అప్రజాస్వామికమని బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల పచ్చటి పంట పొలాలు నాశనమవుతాయని, కాలుష్యంతో ప్రజలు రోగాల బారినపడే అవకాశం ఉంటుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న వెంకటస్వామిని అరెస్ట్ చేయడం సరికాదని పేర్కొన్నారు. సమావేశంలో బీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ వరికల్ గోపాల్, బీఎస్పీ జిల్లా నాయకుడు గ్యార మారయ్య, బీఎల్పీ కోశాధికారి రాయబండి పాండురంగచారి, నాయకులు సునీల్‌కుమార్, శంకరయ్య పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ సేవలు అభినందనీయం

• కలెక్టర్ హనుమంతు కె.జెండగే

రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి అర్బన్, అక్టోబర్ 23 : గ్రామాల్లో పేద ప్రజలకు, వృద్ధులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచి గ్రామీణులకు మరిన్ని సేవలు అందించాలన్నారు. రాష్ట్రంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ ముందంజలో ఉందని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, రెడ్ క్రాస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, సీఈఓ ఎ.శ్రీరాములు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, కార్యవర్గ సభ్యులు మహేందర్‌రెడ్డి, డి.అంజయ్య, సద్ది వెంకట్‌రెడ్డి, హమీద్ పాషా, జె.అంజయ్య, ప్రభాకర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటేశ్, ఎండీ ఖలీల్, పాల్గొన్నారు.

ఏపీఎం కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

భువనగిరి కలెక్టరేట్ : సెర్ప్ సంస్థలో 23ఏండ్లుగా ఏపీఎంగా పనిచేసిన గంట లింగయ్య అనారోగ్యంతో ఆరు నెలల క్రితం మృతిచెందాడు. సెర్ప్ సంస్థ నుంచి వచ్చిన రూ.10లక్షలు, స్త్రీనిధి బ్యాంకు నుంచి ఎక్స్‌గ్రేషియా కింద మంజూరైన లక్షా 50వేల రూపాయల చెక్కును లింగయ్య భార్య సుమలతకు కలెక్టర్ హనుమంతు కె.జెండగే బుధవారం అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఏపీఎం కవిత, స్త్రీనిధి ఆర్ఎం రామకృష్ణ పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ తప్పనిసరి

• జడ్పీ సీఈఓ శోభారాణి

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 23 : గ్రామ మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ తప్పనిసరి అని జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. చేతి పంపుల మరమ్మతులు, గొట్టపు బావులకు అమర్చిన పంపుసెట్లు, ప్యానెల్ బోర్డులు బాగు చేయడం వంటి చిన్న సమస్యలను పరిష్కరించే విధంగా సహాయకులు తయారవ్వాలన్నారు. నీటిని సరఫరా చేసే పైపులైన్లకు, నల్లాలకు లీకేజీలు ఏర్పడితే మరమ్మతు చేయడం, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణ పొందిన సహాయకులకు గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, డీఈ అరుణలత, ఎంపీడీఓ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపాలి

• సఖి కేంద్రం సీఈఓ లావణ్య

రాంపురంలో మాట్లాడుతున్న సఖి కేంద్రం సీఈఓ లావణ్య

తుర్కపల్లి, అక్టోబర్ 23 : సమాజంలో మహిళలపై జరుగుతున్న లింగ వివక్షతను రూపుమాపాలని సఖి కేంద్రం సీఈఓ లావణ్య అన్నారు. మండలంలోని వాసాలమర్రి, రాంపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, సఖి కేంద్రం సభ్యులు బుధవారం మహిళల హక్కులు, తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆడపిల్లల విక్రయం, దత్తత చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలు, గృహ హింస, బాలల హక్కులు, పోక్స్ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ భార్గవి, నిఖిత, జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం సోషల్ వర్కర్ శ్వేత, మనీషా, అంగన్‌వాడీ టీచర్లు సరిత, భాగ్య పాల్గొన్నారు.

ఆయుర్వేదాన్ని ఆదరించాలి : ఆయుష్ డాక్టర్ క్రాంతి

జలాల్‌పూర్‌లో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్న అయుష్ డాక్టర్ క్రాంతి, వైద్య సిబ్బంది

బొమ్మలరామారం,